# అర్బన్ ఫోకస్ ఆవిష్కరణ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణ పౌర సమాఖ్య మరియు పట్టణాల పౌర సంఘాల తరపున వార్యా నివాస్ రూపొందించిన "అర్బన్ ఫోకస్" తొలి సంచిక ను 28.07.2023 న ఆవిష్కరిస్తున్న మాజీ కేంద్ర ఎనర్జీ సెక్రటరీ శ్రీ E A S శర్మ , IAS,

# అర్బన్ ఫోకస్ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణ పౌర సమాఖ్య, పట్టణ పౌర సంఘాల తరుపున వార్వా, నివాస్ రూపొందించిన 'అర్బన్ ఫోకస్' తొలి సంచికను శుక్రవారం మాజీ ఐఎఎస్ అధికారి ఇఎఎస్.శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్‌గా వార్వా, నివాస్ చేస్తున్న కృషిని అభినందించారు. ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు ఉండి కూడా ప్రజల బాధలను అర్థం చేసుకోకుండా, ప్రజలపై మోయలేని భారాలను మోపుతూ చట్టసభల్లో నిర్ణయాలు చేస్తున్నారన్నారు. ప్రజాభిప్రాయాన్ని లెక్క చెయ్యకుండా నిర్ణయాలు చేసే హక్కు ఎవరికీ లేదన్నారు. ఆస్తి పన్ను తీరును అందుకు ఉదహరించారు. ఇలాంటి విషయాలను ప్రజలకు చేర్చడంలో అర్బన్ ఫోకస్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఫోకస్ ఎడిటర్ ఆర్.గణేష్ కుమార్, వార్వా అధ్యక్షులు ఎస్.ప్రకాశరావు, నివాస్ ప్రధాన కార్యదర్శి పిట్ట నారాయణమూర్తి, జివి.రమణ, కె.మోహనరావు పాల్గొన్నారు.



సంచికను ఆవిష్కరిస్తున్న ఇఎఎస్.శర్మ

# 'అర్బన్ ఫోకస్' తొలిసంచిక ఆవిష్కరణ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణ పౌర సమాఖ్య, పట్టణ సంఘాల తరపున వార్వా నివాస్ రూపొందించిన అర్బన్ ఫోకస్ తొలి సంచిక మాస పత్రికను శుక్రవారం కృష్ణానగర్ ప్రాంతంలో మాజీ ఐఏఎస్ ఇ.ఎ.ఎస్.శర్మ తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌గా వార్వా నివాస్ చేస్తున్న కృషిని అభినందించారు. ప్రజల నుంచి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రజలపై మోయలేని భారాలు మోపుతూ చట్టసభల్లో నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్.గణేష్‌కుమార్, ఎస్.ప్రకాశరావు, నారాయణమూర్తి, జి.వి.రమణ, కె.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



అర్బన్ ఫోకస్ మాసపత్రిక సంచిక ఆవిష్కరిస్తున్న విశ్రాంత ఐ.ఎ.ఎస్. అధికారి ఇ.ఎ.ఎస్.శర్మ తదితరులు